జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :325 పేజీలు 8 వెల : 5 గురువారం 14 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




**భారీ వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం**

**అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**

**జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం**

అమరావతి: ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటు-వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు.

ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు.

అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు.



## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు

యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు

ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు

యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు

2లో..



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది.

2లో..



## ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

2లో..



## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు

అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు

సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

2లో..

## అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల

### ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి

### మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు



అమరావతి: పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు.

పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్

హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా? శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.



2లో..

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం

పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా

వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ

ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు

రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా

మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

### ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

### డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్



హైదరాబాద్: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు.

అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో

పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు**

**యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు**

**ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు**

**యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు**



సిద్దిపేట: యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ:సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ

రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం



అమరావతి: ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్భలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుం టాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్ధేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారరి విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల

ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ



హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# పులివెందుల, ఒంటిమిట్టలో వైకాపా అరాచకాలు

విజయవాడ: పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు బుధవారం కలిశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ

పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ- ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు.

తల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు- ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీ-డీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు- చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు.

ఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపీటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీ-సీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-గా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ: బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

అమరావతి: ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు.

# వడ్డీ రేట్లు మార్చిన దిగ్గజ బ్యాంక్..

బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలను కుంటున్న వారికి అలర్ట్. ప్రముఖ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. మరి లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు, గరిష్ఠ రేట్ల మెచ్యూరిటీ టెన్యూర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకుందాం




మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో అలర్ట్. ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేసింది. వడ్డీ రేట్ల సవరణ ద్వారా జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఇస్తోంది. అంటే గరిష్ఠ వడ్డీ రేట్లు 7.75 శాతం వడ్డీ లభిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

గరిష్ఠ వడ్డీ రేట్లు ఈ స్కీమ్ ద్వారానే..

యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణ తర్వాత రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డిపాజిట్లపై 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు టెన్యూర్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. గరిష్ఠ వడ్డీ రేటు 15 నెలల నుంచి 2 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ గల ఎఫ్‌డీ స్కీమ్ పైన ఇస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

యాక్సిస్ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు..

- 7 రోజుల నుంచి 29 రోజుల వరకు సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు 3.50 శాతంగా ఉన్నాయి
- 30 రోజుల నుంచి 45 రోజుల వరకు సీనియర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది.
- 46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీ లభిస్తోంది.
- 61 రోజుల నుంచి 87 రోజుల వరకు 5 శాతం, 88 రోజుల నుంచి 3 నెలల 24 రోజుల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 3 నెలల 25 రోజుల నుంచి 6 నెలల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 6 నెలల నుంచి 9 నెలల వరకు 6.25 శాతం, 9 నెలల నుంచి ఏడాది లోపు 6.50 శాతం వడ్డీ ఇస్తోంది.
- ఏడాది నుంచి 15 నెలల వరకు 7.20 శాతం, 15 నెలల నుంచి 2 ఏళ్లలోపు వరకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.
- 2 సంవత్సరాల నుంచి 5 ఏళ్ల వరకు 7.60 శాతం వడ్డీ ఇస్తోంది.
- 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.75 శాతం ఇస్తోంది.

# మార్పుల నుంచి సెక్షన్ లిమిట్ పెంపు వరకు..

బడ్జెట్ 2025కు ఇంకొద్ది రోజులే ఉంది. ఈ క్రమంలో ఎవరి డిమాండ్లను వారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందుంచుతున్నారు. అయితే ఎప్పుడూ పన్ను చెల్లింపుదారులు.. బడ్జెట్‌లో ప్రకటనల గురించి ఆసక్తిగా చూస్తుంటారన్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా మధ్యతరగతి వర్గం ఆదాయపు పన్నుకు సంబంధించి కొన్ని మార్పుల్ని కోరుకుంటున్నారు. అవేంటో చూద్దాం.

వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26కు సంబంధించి వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఫిబ్రవరి 1న, ఉదయం 11 గంటల సమయంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఈసారి కూడా బడ్జెట్ సమావేశాల్ని రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న బడ్జెట్‌కు ముందుగానే.. జనవరి 31న ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితుల్ని తెలియజేసేదే ఆర్థిక సర్వే. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తి స్థాయి బడ్జెట్ కాబట్టి అంచనాలు ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వర్గం.. ఆదాయపు పన్ను విధానంలో కీలక మార్పులు కోరుకుంటోంది. ఆదాయపు పన్నుకు సంబంధించి.. వారేం కోరుకుంటున్నారో ఇక్కడ చూద్దాం.




టాక్స్ శ్లాబుల్లో మార్పులు- మధ్యతరగతి వర్గానికి వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి మరింత ఊరట కలిగించేలా నిర్మలమ్మ నిర్ణయం తీసుకోవాలని ప్రధాన డిమాండ్‌గా ఉంది. కనీస పన్ను మినహాయింపు పరిమితి ప్రస్తుతం రూ. 3 లక్షలుగా ఉండగా.. రూ. 4 లక్షలకు పెంచడం తప్పనిసరి అని.. ఇంకా టాక్స్ రిబేట్ లిమిట్ రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని టాక్స్2విన్ సీఈఓ అభిషేక్ సోనీ కోరుతున్నారు. రూ. 15 లక్షల్లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రేట్లు తగ్గించాలని క్లియర్‌టాక్స్ టాక్స్ ఎక్స్‌పర్ట్ షెఫాలీ ముంద్రా అంటున్నారు.

ఇల్లు కొనుగోలు చేసే వారు లేదా నిర్మించుకోవాలనుకునే వారి కోసం కూడా వారిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో కీలక ప్రకటనలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

హోం లోన్లకు సంబంధించి పన్ను తగ్గింపు పరిమితి పెంచి ప్రోత్సాహకాల్ని ఇవ్వడం అనేది కూడా ప్రధాన డిమాండ్‌గా ఉంది. మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని ఇంకా.. విత్‌డ్రాయల్స్ కూడా పూర్తిగా టాక్స్ ఫ్రీ చేయాలని సోనీ డిమాండ్ చేస్తున్నారు.

టాక్స్‌పేయర్లకు సమానత్వం కింద.. ఎక్కువ జీవన వ్యయం ఉన్న నగరాలైన హైదరాబాద్, పుణె, బెంగళూరుల్లో కూడా హౌస్ రెంట్ అలవెన్స్ పరిమితిని 50 శాతానికి పెంచాలని కోరుతున్నారు.

సీనియర్ సిటిజెన్లకు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల బడ్జెట్‌లో పెంచిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్‌ను తగ్గించాలని కోరుతున్నారు. సీనియర్ సిటిజెన్లకు ఊరట కలిగించేలా వారికి కనీస పన్ను మినహాయింపు పరిమితి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. టాక్స్ సేవింగ్స్ ఇన్వెస్ట్‌మెంట్లు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎల్ఐసీ ప్రీమియం వంటి వాటిపై సెక్షన్ ని కొత్త పన్ను విధానానికి కూడా అమలు చేసి.. ఇంకా లిమిట్ పెంచాలని కోరుతున్నారు.

# ఎయిర్‌టెల్ గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ల ధరల తగ్గింపు..

## రూ. 469తో ఇప్పుడు 84 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్!

ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. వీటి కింద తక్కువ ధరల్లోనే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో.. అన్‌లిమిటెడ్ వాయిస్, ఎస్ఎంఎస్ సేవల్ని తీసుకొచ్చాయి. తాజాగా ఎయిర్‌టెల్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా తెచ్చిన ఈ ప్లాన్ ధరల్ని మరోసారి తగ్గించింది. ఇప్పుడు కొత్త ప్యాక్స్ అందుబాటులోకి వచ్చాయి.

దిగ్గజ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ శుభవార్త చెప్పింది. ఇటీవల తీసుకొచ్చిన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్ ధరల్ని మరోసారి సవరించింది. కిందటి సారి కంటే తక్కువ ధరలకే కొత్త ప్యాక్స్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ వాయిస్, ఎస్ఎంఎస్ ఓన్లీ ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కొద్దిరోజుల కిందట తీసుకొచ్చిన రెండు ప్లాన్ల ప్రయోజనాలు అలాగే ఉంచుతూ.. ఏ మార్పు చేయని ఎయిర్‌టెల్.. అంతకంటే తక్కువ ధరల్లోనే కొత్త ప్లాన్లను ప్రకటించడం విశేషం. ఇప్పటికే ఇవి రీఛార్జ్ ప్లాన్లలో అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్రమంలో పాత ప్యాక్స్‌ను వెబ్‌సైట్ నంచి తీసేసి అప్డేట్ చేసింది. ఇంతకుముందు ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ఇక మరో ప్లాన్ విషయానికి వస్తే.. రూ. 1849తో ఉంది. ఇది యాన్యువల్ ప్లాన్ అని చెప్పొచ్చు. ఏకంగా 365 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇక్కడ కూడా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఇదే




ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900 లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ప్రయోజనాలతో ఇటీవల తెచ్చిన ప్లాన్ ధర రూ. 1959 కాగా.. దాని కంటే ప్రస్తుత ప్యాక్ ధర రూ. 110 తక్కువగా ఉంది. దీనిపైనా అపోలో సర్కిల్, హలో ట్యూన్స్ బెనిఫిట్స్ పొందొచ్చు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల నేపథ్యంలోనే ఎయిర్‌టెల్ కొత్త ప్యాక్స్ ప్రకటించింది. ఇటీవల వాయిస్, ల కోసం ప్రత్యేకంగా రీఛార్జ్ ప్యాకేజీలు తీసుకురావాలని.. టెలికాం కంపెనీల్ని ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో.. ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ ప్రత్యేకంగా వాయిస్, కోసం డేటా లేకుండా ప్లాన్స్ తీసుకొచ్చాయి. అయితే.. వాటి ధరల్ని మరింత తగ్గించాలని ట్రాయ్ సూచించిన నేపథ్యంలోనే.. ఎయిర్‌టెల్ ఇప్పుడు తన ప్లాన్ ధరల్ని తగ్గించినట్లు గా తెలుస్తోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కూడా తమ ప్లాన్ రేట్లు సవరించొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. ట్రాయ్ కొత్త నిర్ణయం ఆయా కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అక్రమవలసదారులపై అమెరికా అరాచకం!

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లూ, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.



గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాకా తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.


అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హోరిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా ముందుందు మరేం చేయనుందో.

# ట్రంప్ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన కొలంబియా..



అమెరికాలో ఉన్న అక్రమ వలస దారులను ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశానికి పంపే విషయంలో.. కొలంబియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అమెరికా నుంచి వచ్చే విమానాలపై నిషేధం కూడా ప్రకటించింది. కానీ ట్రంప్ సుంకాలు పెంచుతామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గింది. అమెరికా పెట్టిన అన్ని నిబంధనలకు ఓకే చెప్పింది. దీంతో అగ్రరాజ్యం సైతం ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేసింది. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ సర్కారే వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్రమ వలదారులపై చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. వారందరినీ తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ముఖ్యంగా 500 ప్రత్యేక సైనిక విమానాల ద్వారా అక్రమ వలదారులపను వారి స్వదేశాలకు చేరుస్తున్నారు. అయితే ఈ చర్యలను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వ్యతిరేకించి.. యూఎస్ విమానాలపై నిషేధం విధించారు. దీంతో ట్రంప్ సుంకాలు పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేయగా కొలంబియా వెనక్కి తగ్గింది. దీంతో అమెరికా సైతం.. ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.



అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను 500 ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ సర్కారు చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలువురిని పంపించి వేసింది. ఈ చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా తమ దేశానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రత్యేక విమానాల ద్వారా పంపకుండా.. పౌర విమానాల ద్వారా మాత్రమే వారిని తమ దేశానికి పంపించాలంటూ కొలంబియా తెలిపింది. అప్పటి వరకు అమెరికా విమానాలపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

గౌరవంగా పంపించేలా నిబంధనలు రూపొందిస్తేనే విమానాలను అనుమతిస్తామంటూ ఆ దేశ అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. ఇప్పటికే కొన్ని సైనిక విమానాలను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలంబియా సర్కారు విమానాలను వెనక్కి పంపడంపై జీర్ణించుకోలేకపోయారు. దీంతో కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కొలంబియన్ సర్కారు అధికారుల వీసాలను కూడా వెంటనే రద్దు చేస్తామంటూ వెల్లడించారు. ఇవి కేవలం ప్రారంభ చర్యలు మాత్రమేనంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వెనక్కి తగ్గారు. అగ్రరాజ్యం అమెరికా పెట్టిన ఆంక్షలు, నిబంధనలకు ఓకే చెప్పారు. అమెరికా సైనిక విమానాలను తమ దేశంలోకి రానిస్తామని.. పౌరులను తమ దేశానికి ఆహ్వానిస్తామని ప్రకటించారు. దీనిపై తాజాగా యూఎస్ స్పందించింది. కొలంబియా వెనక్కి తగ్గడంతో.. ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలివి వేస్తున్నట్లు ప్రకటించింది. కేవలం కొలంబియా మాత్రమే కాదు ఏ దేశం తమ పౌరులను వెనక్కి తీసుకోకపోయినా.. ఇలాంటి చర్యలే తీసుకుంటామంటూ వెల్లడించింది. ఈ విషయం అర్థం చేసుకుని అన్ని దేశాలు తమకు సహకరించాలని.. అక్రమ వలసదారులను స్వదేశాలకు రప్పించుకోవాలని వివరించింది.

# వయసు పైబడిన వరుణ్ని చూసి..
# స్పృహ తప్పిన వధువు..

వయసు పైబడిన వ్యక్తిని ఓ యువతికి ఇచ్చి పెళ్లి చేయబోగా.. తన పక్కన కూర్చున్న వ్యక్తిని చూడగానే ఆ యువతి కేక వేసి పడిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో నిజంగా జరిగింది కాదు. హ్యూమర్ కోసం తీసిన స్క్రిప్టెడ్ వీడియో.

వివాహం అనేది చాలా పెద్ద ప్రక్రియ. ఫొటోలు చూడటంతో మొదలుపెట్టి.. పెళ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, రిసెప్షన్.. ఇలా రోజుల తరబడి ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే పాత రోజుల్లో ఈ సుదీర్ఘ ప్రక్రియ ఉండేది కాదు. పెద్దవాళ్లు వెళ్లి పిల్లను లేదా పిల్లాణ్ని చూసుకొని వచ్చి నేరుగా పెళ్లి చేసేవారు. పెళ్లయ్యేంత వరకు తన భర్త ఎలా ఉంటాడో భార్యకు తెలిసేది కాదు. ఇప్పటికీ ముస్లిం సమాజంలో అక్కడక్కడ ఇలాంటి కట్టుబాట్లు కనిపిస్తుంటాయి. ఇలాంటి కట్టుబాట్ల ఆధారంగా తీసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

"బంగ్లాదేశ్‌లో పెద్దలు కుదిర్చిన పెళ్లిలో.. తాను వివాహం చేసుకున్న వ్యక్తిని చూడగానే యువతి స్పృహతప్పి పడిపోయింది." అనే క్యాప్షన్‌తో ఉన్న ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 2025 జనవరి 25న పోస్టు చేశారు. చాలా మంది అమ్మాయిల విషయంలో ఇది నిజం అని వీడియోపై రాసుకొచ్చారు.

ఈ వీడియో నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ వీడియో స్క్రీన్ షాట్ సాయంతో గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా వెతికింది. జనవరి 18న హెదయత్ ఇస్లాం వ్లాగర్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేసిన వీడియో కనిపించింది. దానికి వైరల్ వీడియో, ఫన్నీ వీడియో అనే హ్యాష్ ట్యాగ్‌లు జతపరిచారు. వీడియో చివర్లో.. బాగా ఫేమస్ అయిన ఆఫ్రికా బుడ్డోడు నవ్వుతున్న పార్ట్ కనిపించింది. అయితే ఇన్‌స్టాలో కనిపించిన వీడియోలో ఈ పార్ట్ లేదు.

ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఇంతియాజ్ మహమూద్ అనే యూజర్ పోస్టు చేసిన వీడియో కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వాడిన క్యాప్షన్‌నే ఈ వీడియోకు సైతం వాడారు. జనవరి 25న పోస్టు చేసిన ఈ వీడియో 3.7 మిలియన్ల యూజర్లను రీచ్ కాగా.. 18 వేలకుపైగా లైకులొచ్చాయి. దీంతో మరికొందరు యూజర్లు పోస్టు చేసిన వీడియోలను సైతం సజగ్ టీమ్ గుర్తించింది.

అయితే ఈ వీడియోల కింద తప్పుడు సమాచారం అని రీడర్స్ జత చేసిన కంటెక్స్ట్ కనిపించింది. ఓ ఫేస్‌బుక్ లింక్‌ను సైతం జతపరిచారు. అది క్లిక్ చేయగా.. ఫేస్ బుక్ పేజీలో 'భార్య పరిస్థితి ఏంటో అల్లుణ్ని అడగండి' అని బెంగాలీ భాషలో రాసిన క్యాప్షన్‌తో పోస్టు చేసిన వీడియో కనిపించింది. 2024 జులై 26న పోస్టు చేసిన ఈ వీడియో డ్యురేషన్ 3 నిమిషాల 4 సెకన్లు ఉంది. ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన సమాచారం చూడగా.. ఇంట్రోలో 'హలో ఫ్రెండ్స్, నేను డెల్వార్.. సౌదీ అరేబియాలో నివసిస్తున్నాను. మేం ఎవరినీ కించపర్చేందుకు వీడియోలు చేయము. కేవలం మన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడానికే చేస్తాం.

మేం ఎలాంటి పెళ్లి కార్యక్రమం చేయము. మీకున్న ఫిర్యాదులను మాకు తెలియజేయండి' అంటూ ఈ-మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్ ఇచ్చారు.

ఇంట్రోలో పేర్కొనట్టుగానే ఈ ఫేస్‌బుక్ పేజీలో పెళ్లికి సంబంధించి రకరకాల స్క్రిప్టెడ్ వీడియోలను పోస్టు చేశారు. దీన్ని బట్టి వైరల్ అవుతోన్న వీడియో స్క్రిప్టెడ్ అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి కుటుంబ సభ్యులకు

**చెక్కులు అందచేసిన (ఐ.ఎం.ఏ.) పిడుగురాళ్ల శాఖ**

**అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్, కార్యవర్గ సభ్యులు**

**గురజాల, ఉదయం న్యూస్, ఆగస్టు 13 :**



పల్నాడు జిల్లా గురజాల లోని శ్రీకాంత్ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీరాముర్తి, “చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్” ద్వారా అనేక ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి పల్నాటి ప్రజలకు ఎనలేని సేవలు చేసారు అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐ ఎం ఏ) పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు ధూళిపాళ్ళ భరత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ, గురజాల పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి గత సంవత్సరం అనారోగ్య కారణంగా గత సంవత్సరం చనిపోవడం జరిగింది అది తెలిపారు. ఆ రోజు ఐ.ఎం.ఏ. కార్యవర్గ సభ్యులు ఆయన పార్ధివదేహానికి, స్వగృహంలో నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. అనంతరం పిడుగురాళ్ల లో సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది అన్నారు. డాక్టర్ శ్రీరామ్ మూర్తికి సంబంధించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐ.ఎం.ఏ.), పిడుగురాళ్ల శాఖ శాశ్వత సభ్యత్వం, ఐ.ఎం.ఏ నేషనల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్ సభ్యత్వం ఈ స్కీమ్ ద్వారా 07/01/2025 తేదీ న 11,37,080/- రూపాయల చెక్ అందచేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఐ.ఎం.ఏ. ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ సభ్యత్వం(ఈ స్కీమ్ ద్వారా 21/04/2025 తేదీ న 6,00,000/- చెక్ అందచేయడం జరిగింది అని భరత్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఐ.ఎం.ఏ. డాక్టర్.ఎన్. అప్పారావు ఫ్యామిలీ సెక్యూరిటీ స్కీమ్ సభ్యత్వం కలిగి యున్నారు అని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా మంగళవారం ఆయన నామినేషన్ ప్రకారం ఆయన భార్య చల్లగుండ్ల విజయలక్ష్మి పేరున 9,25,000/- రూపాయలు చెక్, మరియూ ఆయన పెద్ద కుమారుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పేరున 9,25,000/- రూపాయలు చెక్కులు కలిపి మొత్తం అక్షరాలా 18 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అయన స్వగృహం లో పెద్ద కుమారుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ కు, అందచేయడం జరిగింది అని భరత్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం చల్లగుండ్ల విజయలక్ష్మి గుంటూరు లో ఉన్నారని డాక్టర్ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం చెక్కులు అందించిన వారిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐ.ఎం.ఏ.)పిడుగురాళ్ల శాఖ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్, కార్యదర్శి డాక్టర్ బొర్రా రాంప్రసాద్, కోశాధికారి డాక్టర్ అలా సాంబశివ రావు, డాక్టర్.ఎం.మధుకర్ రెడ్డి ఉన్నారు.

# ఎవరికి వారే యమునా తీరే?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



చెరో దారిలో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రలు.కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది ఒక రూట్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ది మరో రూట్,ఈ నెల 25న వర్ధన్నపేటలో మీనాక్షి నటరాజన్ రెండో విడత పాదయాత్ర.సీఎం రేవంత్ రెడ్డి లేకుండా సాగుతున్న పాదయాత్రరేవంత్ రెడ్డి పరిపాలనపై ప్రజల నుండి స్పందన తెలుసుకోడానికి పాదయాత్రకు అధిష్ఠానం ఆదేశించినట్లు సమాచారం.మరోవైపు తాను కూడా పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించిన మహేష్ కుమార్ గౌడ్.
తెలంగాణకు తర్వాత కాబోయేది బీసీ సీఎంయే అని అది తానేనని పాదయాత్ర చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్.

# మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం :

**ఉదయం న్యూస్ వనపర్తి.**



డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం డ్రగ్ మహమ్మరిని నిర్ములిదం. .భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం ఎస్పీనాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (%చీవీదీూ%)ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.
ఎస్పీ, పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలీ
నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఐజీ మాటలకు నాగరిక ప్రపంచం తలదించుకునేలా మారింది

**వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి కామెంట్స్..**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ గారు మాట్లాడిన మాటలకు నాగరిక ప్రపంచం తలదించుకునేలా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి కామెంట్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు..
స్వతంత్ర అభ్యర్థి సైదాపురం సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాము, హేమాద్రిపై టిడిపి పార్టీకి చెందిన కొంతమంది దాడులు చేశారు.
కార్లపై పెట్రోల్ పోసి చంపాలని అనుకున్నారు.. దాడులు చేసిన వారిపై కేసులు పెట్టకుండా తమ పార్టీకి చెందిన వారిపైనే పోలీసులు కేసులు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..
ఈ సంఘటనకు సంబంధించి డీఐజీ వెటకారంగా మాట్లాడారు..
పక్క పల్లెకు పత్యాపారం చేసుకునేందుకు వెళ్లారా ? మేము లేకపోతే తలలు లేచేటివి అని అన్నారు. ఆ విధమైన మాటలు పోలీసు అధికారులే మాట్లాడుతుంటే అందరికీ పోలీసుల తెలుగుదేశం పార్టీని కార్యకర్తలని చెర్పించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. డీఐజీ మాట్లాడిన మాటలకు నాగరిక ప్రపంచం తలదించుకునేలా మారిందన్నారు.
పోలీసులంటే భయం ఉంటే ఈ సంఘటనలు జరిగేటివి కాదన్నారు.
బయట నియోజకవర్గాల నుంచి వచ్చిన టిడిపి కార్యకర్తలు నిన్న ఉప ఎన్నిక జరిగే గ్రామాలలో స్వైర విహారం చేశారన్నారు.
వారిని సీఐ, డీఎస్పీ, డిఐజి విచ్చలవిడిగా తిరగనించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎప్పుడు జరగని సంఘటనలు నిన్న జరిగిన



ఉప ఎన్నికల్లో జరిగాయన్నారు.
పోలీసులు వారికి కావలసిన వ్యక్తులను గెలిపించాలని అనుకుంటే ప్రజాస్వామ్యం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు.
20 సంవత్సరాల కిందట నాటు తుపాకులు, బాంబులు, ఈటలు పెట్టుకొని ఎలక్షన్లు చేసే సంస్కృతి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మళ్లీ ఆ సంస్కృతి తేవాలని చూస్తున్నారన్నారు..
డిఐజి, డిఎస్పి, సిఐ పనికిరాని వాళ్ళు మిగిలిన పోలీసులకు ఏమైందన్నారు.
ఇక్కడున్న నాయకునికి చెబుతున్న.. ఏదైతే చేయాలనుకున్నావో అదే నీకు శాపంగా మారుతుందన్నారు.. స్టేట్ ఎలక్షన్ కళ్ళు తెరవాలి.. రెండు పోలింగ్ బూత్ లోనే రీపోలింగ్ ఎలక్షన్లు పెడతారా.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎన్నికల రిజల్ట్ అనౌన్స్ చేస్తే ఎన్నికల కమిషన్ కు సిగ్గు పోతుందన్నారు..
నిన్న పోలింగ్ బూతుల వద్ద జరుగుతున్న అన్యాయాలను చిత్రీకరించేందుకు పత్రిక విలేకరులను అనుమతిచ్చారా అని ఆయన సూటిగా అధికారులను ప్రశ్నించారు.
కలెక్టర్ గారు ఏం చేస్తున్నారు...ఒక పోలింగ్ బూత్ ను మరొక గ్రామంలో ఏర్పాటు చేయడం సబబేనా ఆయన పేర్కొన్నారు..
అన్యాయంతో గద్దెనెక్కలేమని గుర్తుపెట్టుకోండని తెలుగుదేశం పార్టీ నేతలకు చురక లంటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న కొత్త బార్ పాలసీ!!!

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన బార్లకి సంబంధించి నూతన మద్యం పాలసీపై యజమానుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది.
ఈ నూతన విధానం వారి ఆర్థిక భద్రతపై, వ్యాపార స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం చూపే అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
తటస్థంగా చూస్తే, దీని వల్ల ప్రస్తుత బార్ యజమానులకు లాభాలు తగ్గిపోవడమే కాదు, కొత్తగా బిజినెస్ చేయాలనుకొనే వారికి ఎదురయ్యే సమస్యలు కూడా అధికమే.
1. లైసెన్సులు - అనిశ్చితి, పెట్టుబడులకు రిస్క్లాటరీ పద్ధతి: లాటరీ విధానం ప్రవేశపెట్టడం వలన సుదీర్ఘకాలంగా ఈ రంగంలో ఉన్న ప్రస్తుత బార్ యజమానులకు తమ లైసెన్సులు కొనసాగింపును పోగొట్టుకునే ప్రమాదం ఎక్కువైంది. సంపాదించుకున్న బ్రాండ్ విలువ, కస్టమర్ నెట్వర్క్ ఒక్కరోజులో లాటరీలో అదృష్టం దక్కకపోతే నిరాశే గతి.
పెరిగిన లైసెన్స్ ఫీజు: జనాభా ఆధారంగా రూ.55లక్షల నుండి రూ.75 లక్షల వరకు లైసెన్స్ ఫీజులను నిర్ణయించడం, చిన్న పట్టణాల్లో బార్లు నిర్వహించే వారికి చాలా చాలా ఇబ్బందికరం. ఆస్తుల్లో పెట్టుబడిపై భద్రత లేదు: ఎంత పెద్ద పెట్టుబడి పెట్టినా, లైసెన్స్ పునరుద్ధరణలో మళ్లీ లాటరీ విధానమే అనిశ్చితి రావడంతో బార్ల అభివృద్ధికి విస్తరణకు అర్థం ఉండదు.
2. అనవసర పోటీప్రస్తుత యజమానులకు కొనసాగింపుపై హామీ లేదు: భారీగా ఖర్చు పెట్టి భవనాలు, ఇంటీరియర్ వెచ్చించిన యజమానులకు మరోసారి లైసెన్స్ దక్కుతుందన్న గ్యారంటీ లేదు. అది లేదంటే, వారి పెట్టుబడి పూర్తిగా నష్టపోతుంది.%దీజ%లకు 10% రిజర్వేషన్: సామాజిక న్యాయం అవసరమైనదే అయినా, ఇలాంటివి వేగంగా అనుభవజ్ఞులైన వ్యాపారులకు నిస్పృహ కలిగించేలా మారుతున్నాయి. మిగతా 90%కి 10% వారితో పోటీ చాలా ఎక్కువగా మారి నష్టాలను చవిచూసే అవకాశాలు పుష్కలం.3. మార్కెట్ ప్రవేశం కొత్తవారికి కష్టమేఅధిక పెట్టుబడితో ప్రారంభం: పెద్ద మొత్తంలో లైసెన్స్ ఫీజు, వడ్డీ ఖర్చులు, చెల్లించాల్సిన పన్నులు కొత్తగా రంగంలోకి రావాలనుకునే ‘ప్రవేశికులకు, ఆదిలోనే హంసపాదులుగా మారి తెలియక వ్యాపారంలోకి ప్రవేశించేవారు దివాళ తీయడం ఖాయం!4. లాభాల క్షీణత డిస్ట్రిబ్యూషన్లో ధరల్లో అసమానత: బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా బార్లకు సరఫరా చేసే మద్యం ధరలు, రిటైల్ ఔట్లెట్లకు సరఫరా చేసే ధరలకు పోలిస్తే 10% అధికం ఉంటోంది. దీనివల్ల బార్లకు లాభాల మార్జిన్ తక్కువవుతోంది. వ్యాపార భద్రత తగ్గిపోతోంది.ప్రభుత్వానికి మాత్రం అధిక లాభాలు: గతంలో ప్రభుత్వానికి లైసెన్స్, అప్లికేషన్ ఫీజుల ద్వారా రూ.700 కోట్లు ఆదాయం వస్తే, బార్ల యజమానులకు మాత్రం మరింత ఒత్తిడి, అమ్మకాల్లో మార్జిన్ భారీగా తగ్గిపోయింది.
5. కాలపరిమితి, నిబంధనల్లో స్పష్టత లోపంలైసెన్స్ కాలపరిమితి చిన్నదే: మూడు సంవత్సరాల వరకే లైసెన్స్ మంజూరవ్వడం వ్యాపార భవిష్యత్తుపై సందేహాన్ని కలిగిస్తోంది. హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లో సంవత్సరానికి 40 లక్షలు ఫీజుతో బార్ లైసెన్స్ దొరికినా అక్కడ లాభాలు ఎక్కువగా ఉన్నాయిబీ ఇక్కడ ఇవ్వబడిన ఫీజుకు అంత లాభదాయకత ఒక్క శాతం కూడా కనిపించడం లేదు.
6. చట్టపరమైన గందరగోళం, బ్యూరోక్రసీ అంతరాయంలైసెన్సింగ్ పద్ధతులు స్పష్టంగా తెలియకపోవడం, గుర్తింపు మార్గదర్శకాలు లేదా ప్రామాణిక విధివిధానాల్లో పారదర్శకత లేకపోవడం కొత్తవారిని, ప్రస్తుత యజమానులను బిజినెస్ చేయాలన్న ఉత్సాహాన్ని తగ్గిస్తోంది.
సంక్షిప్తంగా విమర్శాత్మక విశ్లేషణ: రెగ్యులర్వ్యాపారానికి మూల్యం తగ్గిన విధానం ఈపాలసీ. గతంలో గల యజమానులకు పెట్టుబడిపై భద్రత లేదు. నూతన ప్రవేశికులకు తలపోయే పెట్టుబడి, మార్కెట్ ప్రమాణాలు అతిగా ఉన్నాయి. లాభాల మార్జిన్లు తక్కువగా, పోటీ ఎక్కువగా ఉండటంతో ఈ రంగంలో స్థిరత్వం లేదన్న సంగతి సుస్పష్టం. నీతిగతంగా, ఆరోగ్య దృష్టికోణం బాగున్నా, వ్యాపార ప్రోత్సాహానికి మాత్రం ఈ పాలసీ బహు దూరంగా ఉంది. ప్రాధాన్యత ప్రభుత్వ ఆదాయానికి అధికంగా ఉండటం, వ్యాపారులు, వ్యాపారం చేసే తీరుపై దుష్ప్రభావం చూపేలా మారింది.
చివరగా%ొప్రస్తుతం ఉన్న బార్ యజమానులకు లేదా కొత్తగా రంగంలోకి రావాలనుకొనేవారికి, ఈ పాలసీ రాబోతున్న ఏడాదుల్లో లాభదాయక కార్యకలాపాలు సాగించేందుకు గణనీయ మైన ఇబ్బందులు మిగిల్చే అవకాశమే ఎక్కువ. పాలసీ లక్ష్యాలే సరె, కానీ పారదర్శకత లేని నూతన విధానాలు , స్థిరత, వ్యాపారానికివ్వే గౌరవం లేకపోవడం %-% కొత్త బార్ల వ్యాపారాన్ని మరియు పాత బార్ల వ్యాపారస్థులను తీవ్రంగా దెబ్బ తీయడం ఖాయం!!!నాన్ రిఫండబుల్ పాలసీ కింద లాటరీ టోకెన్ ఫీజు వసూలు చేయడం ప్రభుత్వం చేస్తున్న దోపిడీ అని క్షేత్ర స్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన కమీషన్ పాలసీ అమలులో ఉంటుందని గ్యారంటీ లేదు. వైన్ షాపుల యజమానులకు ఇస్తామన్న కమీషన్ ఇవ్వలేదు. ఈ తీరుతో ప్రభుత్వం మీద అపనమ్మకం పెరుగుతోంది. లాభార్జన కోసం మద్యం వ్యాపారుల ప్రయోజనాలను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శలు వినిపిస్తున్నాయి..

# దేశ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడో చూడలేదు

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కామెంట్స్..**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




దేశ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడు చూడలేదని కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు . కడపలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు చూస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్లు ఉందిన్నారు.
దేశ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడు చూడలేదన్నారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు.టీడీపీ నేతల దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని ప్రజలు చూసారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నేతలు వందల మంది తిష్ట వేసారన్నారు.ఓటు వేసేందుకు వస్తుం ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు.స్థానికులను సైతం వారి గ్రామాల్లో తిరగనివ్వలేదన్నారు.మంత్రి హోదాలో ఉన్న నాయకులే దగ్గరుండి రిగ్గింగ్ కు పాల్పడ్డారన్నారు.ప్రచార సమయంలో వైఎస్ఆర్సీపీ నాయకులపై దాడులు చేశారన్నారు.దాడి చేసి తిరిగి తమపై అక్రమ కేసులు బనాయించారన్నారు.డిఐజీ కోయ ప్రవీణ్ జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసినట్లు ఉందన్నారు.లోపల రిగ్గింగ్ జరుగుతుంది మహాప్రభో అంటే పట్టించుకున్న నాథుడే లేరన్నారు..కొన్ని బూత్ లలో అధికారులే దగ్గరుండి రిగ్గింగ్ చేశారన్నారు.పలు ప్రాంతాల్లో మహిళలు తిరగబడిన సందర్భాలు ఉన్నాయన్నారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి పై చెప్పులు కూడా విసిరారన్నారు.అయినా సిగ్గు లేకుండా సాయంత్రం వరకు రిగ్గింగ్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పాల్గొన్నారు.

# సంక్షేమం కోసం కృషి

**ఉదయం న్యూస్ వనపర్తి**

బి.సి.ఎఫ్. కార్మిక సమాఖ్య %MFTU% జిల్లా అధ్యక్షుడు గా
పుట్టపాకల బాలస్వామిలి ఆగస్ట్ 13 :
వనపర్తి జిల్లా , వనపర్తి పట్టణంలోని న్యూ టౌన్ కాలనీ లోని బి.సి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ నివాస గృహంలో జరిగిన బి.సి.ఎఫ్. రాష్ట్ర,జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో బి.సి.ఎఫ్.అనుబంధ కార్మిక విభాగం “ మహాజన కార్మిక సంఘాలు సమాఖ్య “( %MFTU% ) జిల్లా అధ్యక్షులుగా పుట్టపాకల బాలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . అనేక సంవత్సరాలుగా కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తూ హోటల్ కార్మికుల సంక్షేమం కోసం కృషిచేసిన బాలస్వామిని ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ రెక్కలు తప్ప వేరే ఆస్తులు లేని నిరుపేదలైన




కార్మికులు సమాజంలో అతి తక్కువ వేతనంలో పనిచేస్తూ పెరిగిన ధరలకు జీవితం మోయలేని భారంగా మారి ఇచ్చే వేతనాలు సరిపోక అనేక రంగాలలోని కార్మికులు అప్పుల పాలై తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక కట్టుకోవడానికి బట్టల్లేని దీనస్థితిలో దారిద్రరేఖకు తెగువన కార్మికులు జీవిస్తున్నారు కాబట్టి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చట్టం అమలు చేస్తూ వేతనాలు చెల్లించాలని, కార్మికు

# ఓటమి భయంతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న టిడిపి

**ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులు. ఎలక్షన్ కమిషన్ పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి.**

**వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కడప జిల్లాలో జరిగిన పులివెందుల,ఒంటిమిట్ట మండలాలలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలలో ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలను చేస్తున్నారని వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.బుధవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పోలీసుల వ్యవహరించిన తీరు చాలా ఘోరమని ఆయన తెలియజేశారు. జెడ్పిటిసి ఉప ఎన్నికలలో పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకుల్లా విధులను నిర్వహించడం పోలీసు వ్యవస్థకే మచ్చ తెచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలియజేశారు. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.అదేవిధంగా పలువురు మంత్రులు పోలింగ్ కేంద్రాల వద్ద తిరుగుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని ఆయన తెలియజేశారు. రెండు జెడ్పి స్థానాలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారని,ఇటువంటి నీచ రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్నారని ఆయన తెలియజేసారు.పోలీసులు ప్రవర్తించిన తీరుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుని,ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన భద్రత కల్పించాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# శాశ్వత మాస కల్యాణోత్సవానికి 1,12116

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణంలో శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణ మహోత్సవం నిర్వహించుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయిఉన్నది. కావున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు అయిన v.దయానంద చారి మరియు v.రఘువీరా రెడ్డి గార్లు %చీ%.వీరంభట్లయ్య స్వామి వారు మరియు బేస్తవారిపేట పూజారి ఆధ్వర్యంలో చైత్ర శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కళ్యాణం నిర్వహించుటకు 1,12,116.00 అక్షరాల ఒక్క లక్ష పన్నెండు వేల నూట పదహారు రూపాయలు ఇవ్వటం జరిగినది. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్పర్సన్ సి శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఎన్ ఈశ్వరచారి గార్లు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

# మట్టిలో దాగున్న బంగారు నిధి..మన దేశంలోని 5 పెద్ద బంగారు గనులివే

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడైంది. భూగర్భ శాస్త్రవేత్తలు చాలా ఏళ్లుగా కష్టపడి చేసిన పరిశోధనల తర్వాత ఈ అరుదైన విషయాన్ని ధృవీకరించారు. ఈ కొత్త ఆవిష్కరణ మధ్యప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు తీసుకురావచ్చని భావిస్తున్నారు. అంతేకాదు, మన దేశంలో ఇంకా చాలా చోట్ల ఇలాంటి బంగారు నిధులున్నాయి. ఆ విశేషాలు, భారతదేశంలోని అతిపెద్ద ఐదు బంగారు గనుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**కర్ణాటకలోని హట్టి గోల్డ్ మైన్స్:**

హట్టి గోల్డ్ మైన్స్ భారతదేశంలోనే అత్యంత పురాతనమైన, అతిపెద్ద బంగారు గని. దీని చరిత్ర సుమారు 2000 సంవత్సరాల నాటిది. పురాతన కాలం నుండి ఇక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని ఆధారాలు ఉన్నాయి. ఈ గని ఇప్పటికీ చురుగ్గా పనిచేస్తోంది. ఇక్కడ ఏటా దాదాపు 1.8 టన్నుల బంగారం ఉత్పత్తి అవుతుంది. ఇది దేశంలోనే ప్రాథమిక బంగారం ఉత్పత్తి చేసే ఏకైక సంస్థగా కొనసాగుతోంది. భవిష్యత్తులో కూడా ఇక్కడ ఇంకా చాలా బంగారం నిక్షేపాలు ఉన్నాయని అంచనా.

**కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)**

కేజీఎఫ్ గురించి తెలియని భారతీయులు ఉండరు. బ్రిటిష్ వారి హయాంలో 1880లో ఇక్కడ తవ్వకాలు ప్రారంభమయ్యాయి. 2001లో గని మూతపడే నాటికి దాదాపు 800 టన్నుల బంగారం ఇక్కడ నుంచి వెలికితీశారు. తక్కువ గ్రేడ్ గని కావడంతో, బంగారం తవ్వకం ఖర్చు ఎక్కువైంది. దీంతో గనిని మూసివేశారు. అయితే, ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో తిరిగి గనిని ప్రారంభించేందుకు భారత ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఒకవేళ కేజీఎఫ్ తిరిగి ప్రారంభమైతే, దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

**ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్ర**

2020లో సోన్‌భద్ర జిల్లాలో 3,000 టన్నుల బంగారు నిక్షేపాలు ఉన్నాయన్న వార్త కలకలం రేపింది. అయితే, తర్వాత జరిపిన పరిశోధనల్లో ఆ వార్తలో నిజం లేదని తేలింది. భూగర్భ శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో కేవలం 160 కిలోల బంగారం మాత్రమే లభించిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ, సోన్‌భద్ర ప్రాంతంలో బంగారం, ఇతర ఖనిజ సంపదకు సంబంధించిన నిక్షేపాలు ఇంకా ఉన్నాయని పరిశోధకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం యూపీకి 'గోల్డ్ హబ్'గా మారే అవకాశం ఉంది.

**ఆంధ్రప్రదేశ్‌లోని రామగిరి గోల్డ్ ఫీల్డ్**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఉన్న రామగిరి గోల్డ్ ఫీల్డ్ చారిత్రాత్మకంగా చాలా ముఖ్యమైనది. గతంలో బ్రిటిష్ వారు ఇక్కడ విస్తృతంగా తవ్వకాలు జరిపారు. 1910 నుంచి 1927 మధ్యలో దాదాపు 176,338 ఔన్సుల బంగారం వెలికితీశారు. తర్వాత భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కూడా ఇక్కడ తవ్వకాలు చేసింది. ఈ ప్రాంతంలో ఇంకా బంగారం నిక్షేపాలు ఉన్నాయని, భవిష్యత్తులో మైనింగ్ కార్యకలాపాలు ఇక్కడ తిరిగి పుంజుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఆంధ్రప్రదేశ్‌లోని చిగురుకుంట**

ఇది చిత్తూరు జిల్లాలో ఉన్న ఒక ముఖ్యమైన ప్రాంతం. 2018లో జరిపిన వేలంలో నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ గనిని దక్కించుకుంది. 263 హెక్టార్లలో విస్తరించిన ఈ గనిలో 1.83 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉందని అంచనా. ఇందులోంచి సుమారు 8.5 టన్నుల బంగారం ఉత్పత్తి చేయవచ్చని భావిస్తున్నారు. ఎన్ఎండిసి ఆధ్వర్యంలో ఇక్కడ తవ్వకాలు ప్రారంభించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి...

# నూతన గృహంలో అడుగుపెట్టిన ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి కుటుంబం




**హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి తోపాటు పలువురు నాయకులు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె ఎంపీటీసీ ఎల్లటూరి ఈశ్వర్ రెడ్డి తన కుమారుడు ఎల్లటూరి శివ రెడ్డితో కలిసి బుధవారం నాడు నూతన గృహప్రవేశం వేడుకను ఆత్మీయంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. నంది పల్లె విశ్వశాంతి స్కూల్ ఎదురుగా ఉన్న కొత్త గృహంలో, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగి, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో కడప జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి ప్రత్యేక అతిథిగా విచ్చేసి, ఈశ్వర్ రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. "మీ కొత్త గృహం సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆనందం నిండిన ఆలయం కావాలి అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఈశ్వర్ రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా హుస్నాబాద్ లో చేపట్టిన

**భారీ ర్యాలీ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







హుస్నాబాద్ లో యాంటీ డ్రగ్స్ కార్యక్రమం పై యువత కు అవగాహన కల్పిస్తూ హుస్నాబాద్ పట్టణం లోని మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత జీవన శైలికి దూరంగా ఉంటానని విద్యార్థులతో, యువత తో ప్రతిజ్ఞ చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

ర్యాలీ లో పాల్గొన్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు, విద్యార్థులు,యువకులు, రాజకీయ నేతలు..

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

హుస్నాబాద్ లో మాదకద్రవ్య వ్యతిరేక సైనికులుగా మనం తయారు కావాలి

మన పక్కన ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే 1908 కి సమాచారం ఇవ్వాలి.

అందుబాటులో ఉన్న ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాలి

డ్రగ్స్ క్షణకాలం సంతోషాన్ని కలిగిస్తుందేమో కానీ, జీవిత కాలాన్ని నాశనం చేస్తుంది.

మత్తుకు దూరం ఉండాలని నాషాయుక్త్ భారత్ అభియాన్ కింద దేశ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం జరుగుతుంది

హుస్నాబాద్ లో విద్యార్థులు తల్లిదండ్రులు, యువత అంత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

ప్రపంచ దేశాలతో మన దేశం పోటీ పడాలంటే పాశ్చాత్య దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్య రోగాన్ని మన ప్రాంతానికి రాకుండా చూడాలి

పాశ్చాత్య సంస్కృతి మాదక ద్రవ్యాలను మనం నిర్మూలించాలి.

సంతోషం కోసం,స్నేహితుల కోరిక మేరకు. తాత్కాలికంగా మనం మత్తుసేవిస్తే జీవితాలు నాశనం అవుతాయి

తల్లిదండ్రులకు, కుటుంబానికి భారమై మత్తుపదార్థాలకు అలవాటు అయితే మన జీవితాలు నాశనం అవుతాయి.

తాత్కాలిక ఆనందం శాశ్వత ఆనందానికి వినాశకర ప్రారంభం అవుతుంది

డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు పోవాలి.

# బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చాలని ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి.

..బద్వేల్ ప్రజాసంఘాల డిమాండ్..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



నియోజవర్గాలను అభివృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజాసంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం నాడు పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర కేవీపీస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ,పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలిపి ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియోజవర్గంలో పనులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. నియోజవర్గాన్ని మార్చి ఆలోచనను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శికామణి, దళిత నాయకులు ఓ ఎస్వి ప్రసాద్, ఎన్ ప్రసాద్ నడిబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన బ్రిటిష్ కాలంనాటి నాణేలు .....!

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




మైదుకూరు మున్సిపాలిటిలోని శెట్టి వారి పల్లె గ్రామంలో బ్రిటిష్ కాలం నాటి నాణేలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయని రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు తెలిపారు. కొన్ని మాసాల క్రితం శెట్టి వారి పల్లి గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట ,నూతన దేవాలయం కట్టించారున్నారు. అప్పుడు ఈ పోలేరమ్మ విగ్రహంకిందస్వాతంత్రానికి ముందు (బ్రిటిష్ కాలం నాటి) 1911 నుంచి 1945 వరకు ఉన్న నాణేలు ఉన్నాయని చెప్పారు. కాపర్ ,సిల్వర్ తో తయారుచేసిన ఆనాటి కాలంలోని క్వార్టర్ అణా, ఒక్క అణా, వన్ పైస్ లభ్యమైనట్లు తెలిపారు. వన్ పైస్ నాణేనికి మధ్యలో రంధ్రం ఉందన్నారు. శెట్టి వారి పల్లి గ్రామంలో మొట్టమొదటగా పోలేరమ్మ తల్లి విగ్రహం

కొద్దిగా చిత్రమవ్వటంతో ఊరి పెద్దలు నూతన విగ్రహాన్ని ప్రతిష్టచేశారని వివరించారు. ఆనాటి విగ్రహమే తిరిగి పునః ప్రతిష్ట కొన్ని మాసాల క్రిందట చేశారని తెలిపారు. ఈ నాణేల గురించి శెట్టి వారి పల్లె గ్రామానికి చెందిన కొప్పర్తి మహేశ్వర్ రెడ్డి, కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, దంత వైద్యులు కొప్పర్తి కేఎన్ఆర్ లు సమాచారం ఇచ్చారని ఆయన వెల్లడించారు..

# కడప జైలు అధికారులపై విచారణకు ఆదేశాలు??

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**


కడప సెంట్రల్ జైలు పూర్వ అధికారులు ప్రకాష్, జవహర్ బాబు, డాక్టర్ పుష్పలతలపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్ క్యాంపుల పేరుతో ఖైదీలను బెదిరించిన ఘటనలకు బాధ్యులైన వారిపై విచారణ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. కర్నూల్ ఎస్పి విక్రాంత్ పాటిల్, కడప డి ఎం హెచ్వో డాక్టర్ నాగరాజు, జైళ్లశాఖ అధికారి ఇర్ఫాన్, ఆర్డీవో ఇర్విన్ విచారణాధికారులుగా వ్యవహరించనున్నారు.




# పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలు

**తెలుగుదేశం పార్టీవే నేటి ఓట్ల లేకుంపు లో అదే జరుగుతుందివైసీపీ చేసినవి కుతంత్రాలు కుట్రలు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం అభ్యర్థుల విజయం తథ్యమని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి అన్నారు బుధవారం బద్వేలులో ఆయన విలేకర్లతో మాట్లాడారు పులివెందులలో గత 45 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యానికి పాతర వేశారని ఆరోపించారు ప్రజలను భయపెట్టి అన్ని ఎలక్షన్లు ఏకపక్షంగా చేసుకునేవారని అన్నారు ఎన్నికల సమయంలో కనీసం నామినేషన్ వేసేందుకు కూడా ఎవరు కూడా ముందుకు రాకుండా భయపట్టేవారని ఆరోపించారు వైస్సార్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నికలు అన్ని ఏకపక్షంగా జరిగినట్లు ఆయన ఆరోపించారు ఇప్పుడు ప్రజా స్వామ్యం గురించి జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు గురించి మాట్లాడటం విడ్డురం గా ఉందన్నారు ప్రజా సమ్యమంపై వైస్సార్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు ఈ నెల 12 తేదీ జరిగిన ఒంటిమిట్ట పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు వైస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోలింగ్ సమయంలో అనేక అల్లర్లు సృష్టించి కవ్వింపు చర్యలకు పాల్పడమే కాకుండా పాత పద్ధతిలోనే పోలింగ్ జరగాలని విశ్వప్రయత్నాలు చేసినట్లు ఆరోపించారు కానీ వారు ప్రయత్నాలు జరగలేదన్నారు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాది మంది పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడి నానయాగి చేసినట్లు తెలిపారు ఎంతోమంది అమాయకులను చితకబాదినట్లు తెలిపారు ఒంటిమిట్ట పులివెందుల జడ్ పి టి సి స్థానాలు కోల్పోవడం ఖాయమని వైసిపి ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు ఈ రెండు స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుక ఇస్తామని ఆయన తెలిపారుమహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యండీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డికూటమి ప్రభుత్వం మరో సూపర్ సిక్స్ ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుంది అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి పేర్కొన్నారు. మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 15 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా టికెట్ లేని ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని, మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ,

రేషన్‌కార్డు ఏదో ఒకటి చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు అని అన్నారు. 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్,

మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పి ంచబడుతుంది అని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడా నికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సాహసో పేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.

# అధిక వర్షాలకు కూలిన ఇంటిని పరిశీలించిన వీఆర్వో

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రాతన కొత్తూరు గ్రామంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శేమీనా,లాల్ భాష ల మట్టి మిద్దే మంగళవారం రోజున కూలడంతో రాతన గ్రామ విఆర్ఓ నాగేంద్ర మిద్దె కూలిన ప్రదేశానికి వెళ్లి బుధవారం రోజున ఇంటిని పరిశీలించారు. అనంతరం ఈ సంఘటన పై వీఆర్వో నాగేంద్ర మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన మట్టి మిద్దె పూర్తిగా తడిచి కూలిందని ఆయన తెలియజేశారు. ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన తెలియజేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా వారికి తప్పకుండా ఆర్థిక సహాయం అందుతుందని వీఆర్వో నాగేంద్ర తెలియజేశారు.

# యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితి కల్పించాయని

కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాల పై మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్.?

సిద్ధిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం,అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్య8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారనీ మండిపాటు.ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపీ లకు తగిన గుణపాఠం చెపుతారు.రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ ఎరువుల కొరత తీర్చలేదు.మీ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అనిప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలిరేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ద్యాస.. పని మీద లేదురైతులు సూటిగా అడుగుతున్నారు కెసిఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి ఇప్పుడు ఎట్లా రావు అని,
వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్న.సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన



రైతులను చూసి ఆగిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం. ఒక ఆధార్ కార్డు కి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు ఆధార్ కార్డు. ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నట్లు హరీష్ రావు తో తమ ఆవేదన ను వ్యక్తం చేసిన రైతులు.
కెసిఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని, కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేసిన రైతులు.ఎప్పుడు వేసుకువాలి ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేసిన రైతులు.కెసిఆర్ హయం లో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించినం అని గుర్తు చేసిన హరీష్ రావు.ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయినా హరీష్ రావు.
పదేళ్ల లో కెసిఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదు అన్న హరీష్ రావు.ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు చేసుకొని, వేసవి కాలం లోనే ఎరువులు స్టాక్ పెట్టినం అని చెప్పిన హరీష్ రావు.గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా హమాలీ, ట్రాన్స్ పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామం లోనే ఎరువులు అందిచామన్న హరీష్ రావు.నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క లారీ ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం..అంటూ ఆవేదన వ్యక్తం చేసిన హరీష్ రావు.దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతు ల పట్ల చిన్న చూపు కు నిదర్శనం..అని వ్యాఖ్య.వెంటనే ఓటీపీ విధానం, ఒక బస్తా విధానం ను తీసేయాలని డిమాండ్,రైతుల అవసరాల అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్.మళ్ళీ పాత రోజులు వచ్చాయి..ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం,బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతుల పై 500 రూ. అదనపు భారం వేయడమేనానో యూరియ తో రైతు లకు ఎకరానికి 500 రూపాయలు భారం పడుతుంది.ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువుల ను సృష్టిస్తుంది
ఎన్నికలు ఉన్నాయని బీహార్ కు ఎరువులను తరలిస్తున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే పెరేడ్ గ్రౌండ్ పరిశీలించిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. రాబోవు రెండు రోజులు వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ అధికారులతో కలిసి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసు సిట్ కు అప్పగించాం

## నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసును సిట్ కు బదిలీ చేసినట్లు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఆగస్టు 12న ఆమె మీడియాతో మాట్లాడుతూ. జులైలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు చెప్పారు. ఈ కేసులో మొదట 8 మందిని, తర్వాత 16 మందిని అరెస్టు చేశామని, అరెస్ట్ అయిన వారిలో వైద్యులు, ఏజెంట్లు ఉన్నారని తెలిపారు. రెండో కేసులో చనిపోయిన బేబీని చూపించి బాధితుల నుంచి రూ.10 నుంచి రూ.20 లక్షలు వసూలు చేశారని చెప్పారు.
ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత' బ్యాంక్ ఖాతాను నిలిపివేశామని, గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరుతో ఉన్న లైసెన్స్ నంబర్, లెటర్ హెడ్స్తో వీరు అక్రమాలు చేశారన్నారు. ఆమె ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశామన్నారు. సికింద్రాబాద్ లో సృష్టి సెంటరు అనుమతులు లేకుండానే నడిపిస్తున్నారని తెలిపారు. ప్రధాన ఏజెంట్ అయిన ధనశ్రీ సంతోషి మరికొందరిని సబ్ ఏజెంట్లుగా నియమించుకొని నెట్ వర్క్ విస్తరించిందని వెల్లడించారు. విశాఖ నుంచి పిల్లల వైద్యురాలు విద్యుల్లత, వైద్యులు రవి, ఉష వీరి కోసం పనిచేశారని తెలిపారు.ఈ కేసులో సరోగసీ, అండదానం చేసే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారని, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మా వర్కర్లు కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసీ కోసం వచ్చిన తల్లిదండ్రులకు అప్పగించేవారన్నారు. మగ బిడ్డకు రూ. 4.5 లక్షలు, ఆడబిడ్డ రూ. 3లక్షల ధర నిర్ణయించారని తెలిపారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతులు ఉన్న వాటినే సంప్ర దించాలని డీసీపీ సూచించారు.

# చిన్నకోడూరు మండలం లో కురిసిన వర్షాలు రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



చిన్న కోడూరు గ్రామంలో నీ బ్రాహ్మణ చెరువు మత్తడి దూకుతూ నీరు లో లెవెల్ వంతెన పై నుండి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు తెలిపారు. స్థానిక అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని సూచించారు.
చిన్నకోడూరు వద్దగల రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్ వెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు.
మండలంలోని చౌడారం, మేడిపల్లి గ్రామంలోని పలు పురాతన వంతెనలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. వంతెనల వద్ద నీటిమట్టం స్థాయిలను తరచూ మానిటర్ చేయాలి.అధిక వర్షాలు కురిసినప్పుడు శనిగరం రిజర్వాయర్ పూర్తిగా నిండి మండలంలోని చేర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో శనిగరం రిజర్వాయర్ యొక్క బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామస్తులు ప్రతి సంవత్సరం చెరువు నుండి పలు నివాసాలు పూర్తిగా ముంపునకు గురవుతాయని దానితోపాటు పక్కన
గ్రామంలోకి
పాములు, ఇతర జీవులు వస్తుంటాయని కలెక్టర్ కు తెలిపారు. వరద ప్రభావానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు గ్రామంలోని సురక్షిత 25 మందికి ఇంటి స్థలాలను ప్రభుత్వం అందించిందని వారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్నందున దీనికి తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు తెలిపారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేతహైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్ నుంచి ఇండిగో ఎయిర్ వేస్‌లో వచ్చిన మహిళ దగ్గర కస్టమ్స్ అధికారులు 13.3కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా గత నెల కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40కోట్లు విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్ ను నియమించాలి

**ఒక్క రెడ్డి సంఘమునకు చైర్మన్ ను ఎందుకు నియమించలేదు**

**అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి**

**రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు శకుంతల రెడ్డి**

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ లోని పేద రెడ్లను ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ కు 2000 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రాష్ట్రంలో పేద రెడ్లను ఆదుకోవాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, సంఘం మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం వారు వేరు వేరు చోట్ల మాట్లాడుతూ గతంలో కొన్ని కొన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటుచేశారు. తిరిగి మంగళవారం 31 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక రెడ్డి కార్పొరేషన్ కు చైర్మన్ నియమించలేదని వారు తెలిపారు. రెడ్ల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది అనడానికి ఇదే నిదర్శనం అని రెడ్డి సంఘం నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో రెడ్డి కుటుంబలలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించేందుకు అఖిల భారత రెడ్డి సంఘం ముందు ఉంటుంది అని వారు తెలిపారు. రాష్ట్రంలో రెడ్ల కుటుంబాలకు ఎక్కడ అన్యాయం జరిగినా అఖిల భారత రెడ్డి సంఘం ముందుండి పోరాడి వారికి అండగా నిలుస్తుందిఅని తెలిపారు

# బాబోయ్ 'పిస్తాహౌస్' మనం ఇన్నాళ్లు తిన్నది ఈ బిర్యానీనా..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




గోడలపై పాకురు అపరిశుభ్ర రిఫ్రిజిరేటర్లు కిచెన్లలో ఎలుకలు, బొద్దింకలు'నాన్ వెజ్' లో సింథటిక్ ఫుడ్ కలర్స్తుప్పు పట్టిన కత్తులతో కూరగాయలు కటింగ్?ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో వెల్లడైన నిజాలు.నగరంలోని 'పిస్తా హౌస్' రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 25 రెస్టారెంట్లను చెక్?చేసి 23 చోట్ల శాంపిల్స్?సేకరించారు. 11 చోట్ల కిచెన్లు తడిగా ఉండడంతో పాటు ఇంకొన్ని చోట్ల పాకురు ఉన్నట్లు గుర్తించారు. మూతలు లేకుండా డస్ట్ బిన్లు ఉన్నాయని, డ్రైనేజీ నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని తేల్చారు. గోడలకు కూడా పాకురు ఉందని, విరిగిన టైల్స్, రిఫ్రిజిరేటర్లు శుభ్రం చేయకపోవడం, కిచెన్లలో ఎలుకలు, బొద్దింకలు, ఈగలు తిరుగుతున్నాయని కిటికీలకు మెష్ లు లేకపోవడమే కాకుండా అపరిశుభ్రంగా ఉన్నాయని తేల్చారు.
నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నారని, తుప్పు పట్టిన రిఫ్రిజిరేటర్?లో నాన్ వెజ్ స్టోర్ చేస్తున్నారని, తుప్పు పట్టిన కత్తులతో కూరగాయలు కట్?చేస్తున్నట్టు గుర్తించారు. ఆహార పదార్థాలు నేలపై నిల్వ చేయడంతో పాటు కోల్డ్ రూమ్ స్టోరేజీ టెంపరేజర్ రికార్డులు మెయింటెన్ చేయడంలేదని తెలుసుకున్నారు. తనిఖీల రిపోర్టులను ఆయా జోనల్ కమిషనర్లకు అందజేశారు. వీటి ఆధారంగా జోనల్ కమిషనర్లు నోటీసులు జారీ చేయనున్నారు శాంపిల్స్?రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోనున్నారు.

# బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చాలని ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి.

.బద్వేల్ ప్రజాసంఘాల డిమాండ్..

బద్వేలు ఉదయం ప్రతినిధి



నియోజవర్గాలను అభివృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజాసంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం బద్వేలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ,పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలిపి ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియోజవర్గంలో పనులు లేక అభివృద్ధిలో
ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. నియోజవర్గాన్ని మార్చి ఆలోచనను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని
వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఓ ఎస్వి ప్రసాద్, ఎన్ ప్రసాద్ నడిబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో తో ఫ్రీ ట్రేడింగ్ మార్కెట్ ను రద్దు చేయ్యాలి.

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



రైతు. కార్మిక సంఘాలు అమెరికతో అమెరికాతో ఫ్రీ ట్రేడింగ్ మార్కెట్ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల సెంటర్లో రైతు, కార్మిక సంఘాల నాయకత్వంనా మోటార్ సైకిల్ ర్యాలీ చేసి ఒప్పందం కాపీలను దద్దం చేస్తున్నా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి. ఎసురత్నం, కౌన్ వెజ్ సంగం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, పండ్ల తోటల రైతు సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, సిఐటియూ టౌన్ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షుడు ఏ .రణధీర్, మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా,యం. వీరన్న, జిల్లా నాయకులు జి. దాసు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ అధ్యక్షులు ప్రసాద్ కు మాజీ కమిటీ సభ్యులు ఘన సన్మానం

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనమర్లపూటి రామచంద్ర ప్రసాద్ ని వారి స్వగృహంలో మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మునగ చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో వారిని ఘనంగా సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వర్షానికి కుప్ప కూలిన మట్టి మిద్దె ప్రభుత్వ అధికారులు అందుకోవాలి

ఉదయం న్యూస్ :- గోనెగండ్ల



కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలోని తిప్పనూర్ గ్రామంలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి పింజరి ఖాజాబీ కి చెందిన మట్టిమిద్దే రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో కుప్పకూలింది. అయితే ఎవరికి ఎలాంటి అపాయం కలగలేదు. అందరూ ముందరి రూం లో నిద్రిస్తుండడంతో ప్రమాదం తప్పింది. మిద్దెను తీసేసి పైకప్పు నిర్మాణం చేసుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలని ఖాజాభీ మొర పెట్టుకుంది.

# పోలీసుల తీరుతో ప్రజాస్వామ్యం కూని

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



కడప జిల్లా పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో పోలీసుల తీరుతో ప్రజాస్వామ్యం కూని అయిందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,జడ్పిటిసి పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్ లు అన్నారు. బుధవారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ఓటర్లను, నాయకులను,కార్యకర్తలను సాక్షాత్తు పోలీస్ అధికారులు ఈడ్చుకుంటూ తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్ నందు నిర్బంధించారన్నారు.జడ్పిటిసి ఉప ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందన్నారు.పోలీస్ అధికారులు అంతా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉప ఎన్నికల్లో పనిచేశారని తీవ్రంగా విమర్శించారు.వైకాపా ఏజెంట్లను బయటికి లాగేసి ఆయా గ్రామాలలో ప్రజలు ఓట్లు వేయాల్సి ఉండగా, అందుకు పోలీసులు,ప్రభుత్వం కుమ్మక్కై అనంతపురం,జమ్మలమడుగు, కమలాపురం ,ముద్దనూరు కొండాపురం, తొండూరు,కడప ప్రాంతాల నుంచి టిడిపి కార్యకర్తలను రప్పించి వారి చేత ఓట్లు వేయించారన్నారు.పోలీసుల సహకారంతో గ్రామ ఓటర్లను దగ్గరికి రానీయకుండా టిడిపి కార్యకర్తలే ప్రశాంతంగా ఓట్లు వేశారని ఆరోపించారు.10 గంటల పాటు జరిగిన ఎన్నికల వెబ్ సైట్ ను పోటీ బరిలో ఉన్న అభ్యర్థులకు సి.సి ఫుటేజ్ లను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.ఇంత చిన్న ఎన్నికలకు ఇలా పోలీసులు వ్యవహరించడం దేశంలో ఎక్కడ జరగలేదన్నారు.అందుకు పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామని వారు తెలియజేశారు.

## చదువుల భార్గవిని సన్మానించిన జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ని పూర్తి చేసి అందులో ఆరు బంగారు పతకాలు సాధించిన వనపర్తికి చెందిన గుండోజు భార్గవిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., మంగళవారం రోజు ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు.ఇటీవల జరిగిన ఆ యూనివర్సిటీ 55వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,ఢిల్లీ %×జూ=% డైరెక్టర్ అఫ్ జనరల్ డా.మంగీలాల్ జాట్ ఆమెను ఓవర్ అల్ కేటగిరీలో 4, ఫామ్ మిషనరీ, ఫుడ్ ప్రాసెసింగ్ లో 2 బంగారు పతకాలను అందజేసి సన్మానించారు. చదువులో చక్కగా రాణించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన భార్గవిని ఎస్పీ గారు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె తండ్రి యాదగిరి ఆచారి స్వర్ణకార వృత్తి చేస్తూ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం చదువు పట్ల ఆయనకు గల నిబద్ధతకు నిదర్శనమని ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసి ఆర్బీ డిఎస్పీ, మహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, యం. తిరుపతయ్య, బి. యాదగిరి, బైరోజు చంద్ర శేఖర్,మాజీ కౌన్సిలర్ బ్రహ్మ చారి, సుగుణ బ్రహ్మయ్య ,ఈశ్వరాచారి శ్రీనివాసులు డా.శ్యాం సుందర్,మాధవాచారి,రమేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలి:



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

నానో యూరియా లిక్విడ్ యురియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కొత్తపల్లి మండలంలోని డిసిఎంఎస్ చింతకుంట ఫర్టిలైజర్ దుకాణాన్ని, గోదామును కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, యూరియా అమ్మకం, నిల్వలు తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ చేసిన గోదామును సందర్శించి ఎరువుల నిల్వ చేసే పద్ధతి, స్టోరేజ్ విధానం పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ఎరువుల వ్యాపారస్తులు విధిగా తార్పలిన్ షీటు వేసి దానిపై వరి ఉన్కను వేసి ఎరువులను నిల్వ చేయాలని సూచించారు. యూరియా బదులుగా అందుబాటులో ఉండే అమ్మోనియా సల్ఫేట్ లాంటి నత్రజని ఎరువులను వాడుకోవాలని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల అధిక మొత్తంలో నత్రజని, భాస్వరం మొక్కకు త్వరగా లభించి అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఈ విషయాల పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నానో యూరియాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించినారు. గడ్డి మందు పారాక్వాట్ నిల్వలు, వాడకంపై డీలరు రైతు వారీగా రిజిస్టర్ లో నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. క్లస్టర్ ఏఈఓ ద్వారా అనుమతి పొందిన తర్వాతనే పారాక్వాట్ గడ్డి మందును విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జే.భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు కె.రణధీర్ కుమార్, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం. కృష్ణ, చింతకుంట ఆదర్శ ఎఫ్.పీ.వో చైర్మన్ ఎన్. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ఆర్టీసీ. విజయనగరం రీజినల్ చైర్మన్ దొన్నుదొర**

**/ఆకులోయ ఉదయం న్యూస్/**

అరకు లోయ మండలం బొండం పంచాయతీ గ్రామంలో అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసి విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతి గడప తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకొన అనంతరం మీ సమస్యకు పరిష్కారం తొందర్లో పరిష్కారం చేస్తానని కూటమి ప్రభుత్వం త్వరలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్ని వర్గాల ప్రజల న్యాయం కూటమి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. దొన్ను దొర దృష్టికి బొండం గ్రామంలో ఒక్క ముగ్గురికి పించన్లు రావటం లేదని, గ్రామంలో డ్రైనేజీ , ఇళ్లు సమస్యలు చెప్పారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోరిబోరి లక్ష్మీ, మండల అధ్యక్షులు లోక్కోయి మహదేవ్ మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు మాజీ సర్పంచ్ గొల్లోరి సుబ్బారావు పంచాయితీ ఉపాధ్యక్షులు జంపన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల నిర్వహణలోపాలను నిలదీస్తూ....

## పిడుగురాళ్లలో మత్తు రహిత భారత్ ప్రతిజ్ఞ

**కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సిఐ వెంకట్రావు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 13 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని సిఐ వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులచే మత్తు రహిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరావు మాట్లాడుతూ, గంజాయి, మత్తు పదార్థాల వల్ల ముఖ్యంగా యువత పెడ ద్రోవ పడుతున్నారని, తల్లిదండ్రులు కూడా గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వాడిన, ఎవరైనా అమ్మిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలను వాడడం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. మాదకద్రవ్యాలు మానాలంటే మార్పు ముందు మనతోనే ప్రారంభించాలన్నారు. ఏ దేశానికైనా యువతే శక్తి, దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. మాదకద్రవ్యరహిత ప్రచారంలో భాగంగా విద్యార్థులు పాల్గొనడం చాలా ముఖ్యమని, ఈ సవాలును స్వీకరిస్తూ మంగళవారం మనం సహ నిషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. మనమందరం ఆంధ్రప్రదేశ్ ని మాదక ద్రవ్యరహితంగా మార్చడానికి దృడమైన నిర్ణయం తీసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట రామారావు, ఎస్సై శివ నాగరాజు, ట్రైనింగ్ ఎస్ఐ కే పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ధర్నా

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




మైదుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో గేట్ ముందు ధర్నా సందర్భంగా "న్యాయమైన డిమాండ్ల సాధన" కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు తాలూకా ఏపిఎన్జీజీఓ సెక్రెటరీ మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబు, ఉపాధ్యక్షులు పెంచల్ రెడ్డీ, జాయింట్ సెక్రటరీ రామ గుప్తా, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జనార్ధన్ రావు, మరియు ఏపీఎస్ఆర్టీసీ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ సీఎం జగన్



**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల నిర్వహణా లోపాలను నిలదీస్తూ.... కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు....పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో బిసి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారి పైన, వైసిపి నేతలపైన జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ....పులివెందుల మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను అధికారులు ఇష్టారాజ్యంగా మార్చడం పైన.... అదేవిధంగా పులివెందుల, ఒంటిమిట్ట లలో వైసిపి నేతలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులు....పోలింగ్ రోజున తెల్లవారుజామునే కడప ఎంపీ అవినాష్ రెడ్డి గారి అరెస్టు, వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మరియు ఇతర వైఎస్ఆర్సిపి కీలక నేతల గృహ నిర్బంధంపై...... పోలింగ్ సమయంలో పోలీసు అధికారులు, కూటమి ప్రభుత్వానికిచెందిన గూండాలు కలిసి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసి అన్ని పోలింగ్ బూత్ లలో నుంచి వైసీపీ ఏజెంట్లను బయటికి పంపించేసి రిగ్గింగ్ కు పాల్పడడంపై అసహనం వ్యక్తం చేస్తూ..., అప్రజాస్వామ్య పద్ధతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన జెడ్పిటిసి ఉప ఎన్నికలను రద్దుచేసి... కేంద్ర బలగాలతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను తిరిగి నిర్వహించాలని, ఈరోజు తాడేపల్లి లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయం నందు వైయస్సార్సీపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ ప్రెస్ మీట్ లో పులివెందుల, ఒంటిమిట్ట వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థులు, వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ గారు, వైయస్సార్సీపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సూచనలు

**డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 13 :**



పల్నాడు ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో జలప్రళయం, రోడ్డు రవాణా అంతరాయం, నీటి నిల్వలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు మరియు వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.

**పిల్లల కోసం జాగ్రత్తలు:**

వరద నీరు, మురికినీటి దగ్గర పిల్లలను వెళ్లనివ్వకండి.

పాఠశాలలకు పంపే ముందు వాతావరణాన్ని పరిశీలించి సురక్షిత మార్గాలను మాత్రమే ఎంచుకోండి.తడిసిన దుస్తులతో ఎక్కువసేపు ఉండనివ్వకండి %-% జలుబు, వైరల్ జ్వరాలు వస్తాయి.

రైతుల కోసం జాగ్రత్తలు:


పొలాల్లోకి వెళ్ళేముందు నీటి మట్టం, విద్యుత్ తీగలు పడివున్నాయా అనే విషయాన్ని తప్పక పరిశీలించండి.ఎరువులు, విత్తనాలు నీటి తడికి గురికాకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచండి.వరదనీటిలో పంటలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోండి.

**ఆరోగ్య పరిరక్షణ:**

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి %-% దోమలు పెరగకుండా చుట్టుపక్కల నీరు నిల్వ ఉండనివ్వకండి.మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగండి.జ్వరాలు, వాంతులు, విరేచనాలు, చర్మవ్యాధులు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించండి.ప్రజల ప్రాణ భద్రత మనందరి మొదటి కర్తవ్యం. ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నా, స్థానిక అధికారులు, వైద్యశాఖ, విపత్తు నిర్వహణ విభాగానికి వెంటనే సమాచారం ఇవ్వండి అని డాక్టర్అశోక్ కుమార్ చింతలపూడి తెలిపారు.

## 21.017 కిలో గ్రామ్స్ గంజాయిని ఇన్సులేటర్ లో డిస్ట్రయ్ కాల్చి వేయడం జరిగింది

**సిద్దిపేట**



పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 2019, 2022, 2023, 2024 మరియు 2025 సంవత్సరాలలో నమోదైన 30 కేసులలో గంజాయి పట్టుకోవడం జరిగింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఆధ్వర్యంలో గంజాయి డిస్ట్రయ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ చైర్మన్ కమిషనర్ కమిటీ మెంబర్లు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి యం. రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 30 కేసులలో ఉన్న గంజాయిని అందాజా 21.017 కిలో గ్రామ్స్ గంజాయిని చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో ఉన్న ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్లో

ఇన్సులేటర్ లో డిస్ట్రయ్ కాల్చి వేయడం, జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేక టీమ్స్ తో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరియు ప్రత్యేక డాగ్స్ తో బ్లాక్ స్పాట్స్ వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబాలు మరియు జీవితాలు నాశనం అవుతాయని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారో ఒక కన్నేసి పెట్టాలని సూచించారు. ఆన్లైన్లో ఇంటికి ఏవైనా పార్సల్స్ వస్తే తల్లిదండ్రులు వాటిపై నిఘా ఉంచాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, రాజేష్, టూ టౌన్ ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ, బెజ్జంకి ఎస్ఐ సౌజన్య,

మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఇక్కడ ఎన్సిసి కేడేట్స్, విద్యార్థులతో కలిసి మాధక ద్రవ్యాలు నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి పెడదోవ పట్టకూడదని సూచించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన కాన్షియేన్స్ క్లబ్బులు చురుకుగా పనిచేయాలని అన్నారు. అనంతరం నషాముక్తభారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ పాల్గొన్నారు.

ఉదయం





# సెంటిమెంట్ కంటిన్యూ..

దర్శక ధీరుడు రాజమౌళి తన సినిమాల్లో హీరోల మెడలో లాకెట్లను డిజైన్ చేయించడం ఒక సెంటిమెంట్ గా భావిస్తారని తెలుస్తోంది. SSMB29' లో మహేష్ బాబు కోసం త్రిశూలం, ఢమరుకం, నంది కలిగిన లాకెట్‌ను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ లాకెట్ పోస్టర్ విడుదలైన వెంటనే ట్రెండింగ్ అవ్వడంతో, ఒక ఈ-కామర్స్ సైట్ దీనిని విక్రయిస్తుండటం విశేషం. రాజమౌళి సెంటిమెంట్ మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తన సినిమాల విషయంలో ఎంత పర్ఫెక్ట్ గా ఉంటారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినీ ఇండస్ట్రీలో అందరికీ సెంటిమెంట్స్ ఉన్నట్లే, మన జక్కన్నకి కూడా కొన్ని చిన్న చిన్న సెంటిమెంట్లు ఫాలో అవుతుంటారు. ఆయన సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. మనం సరిగ్గా గమనిస్తే, హీరో పాత్రల కోసం స్పెషల్ లాకెట్స్ ని డిజైన్ చేయిస్తుంటారనే సంగతి అర్థమవుతుంది. ఇప్పుడు SSMB29" మూవీకి కూడా రాజమౌళి అదే రిపీట్ చేస్తున్నారు.

రాజమౌళి తెరకెక్కించిన 'సింహాద్రి' సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ మెడలో పులిగోరుతో ఉన్న తాడు ఉంటుంది. 'సై' చిత్రంలో హీరో నితిన్ రెండు మూడు లాకెట్స్ వేసుకొని కనిపిస్తారు. ఫైట్ సీన్స్ లో ఒకరమైన లాకెట్, సాంగ్స్ లో ఇంకో విధమైన లాకెట్ ధరించి ఉంటారు. 'ఛత్రపతి' సినిమాలో ప్రభాస్ మెడలో శంఖంతో ఉన్న లాకెట్ కనిపిస్తుంది. 'విక్రమార్కుడు' సినిమాలో రవితేజ పోషించిన అత్తిలి సత్తిబాబు క్యారక్టర్ ఒక తాయిత్తు కట్టుకొని కనిపిస్తాడు. 'మగధీర' మూవీలో రామ్ చరణ్ మెడలో కూడా లాకెట్ ఉంటుంది.

'యమదొంగ'లో ఎన్టీఆర్ మెడలో ఒక రౌండ్ లాకెట్ కనిపిస్తుంది. 'మర్యాదరామన్న' చిత్రంలో సునీల్, 'ఈగ'లో నాని కూడా మెడలో ఏదో ఒక లాకెట్ తోనే కనిపిస్తారు. 'బాహుబలి' సినిమాలోనూ రాజమౌళి ఇదే పద్ధతి ఫాలో అయ్యాడు. ప్రభాస్ పోషించిన శివుడు పాత్ర మెడలో శివలింగం లాకెట్ ఉన్న దారం ఉంటుంది. SSMB29' మూవీలో రామ్ చరణ్ మెడలో ఓం అనే సింబల్ తో చేసిన లాకెట్ వేసుకుంటారు. కొమురం భీమ్ పాత్రలో తారక్ మెడలో పులిగోరుతో ఉన్న ఓ గొలుసు ఉంటుంది. అక్తర్ గా వేషధారణ మార్చుకున్న తర్వాత తాయిత్తు లాంటి లాకెట్ కనిపిస్తుంది.

రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. మహేష్ లుక్ కనిపించకుండా ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. SSMB29' సినిమాలో జక్కన్న ఓ కొత్త లాకెట్ డిజైన్ చేయించారు. దాన్ని ఒక రుద్రాక్ష మాలకు జోడించి మహేష్ మెడలో వేశారు. ఇది సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహేష్ బాబుతో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నట్లుగా రాజమౌళి ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. ఇండియన్ మైథాలజీతో లింక్ చేస్తూ సరికొత్త కథను చెప్పబోతున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. SSMB29' అనౌన్స్ మెంట్ పోస్టర్ లో మహేష్ బాబు మెడలో లాకెట్ చూసి, ఆయన పరమ శివుని భక్తుడిగా కనిపిస్తారేమో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



# బ్రహ్మానందం ఇంట్లో చరణ్ దంపతుల సందడి..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, భార్య ఉపాసనతో కలిసి కామెడీ కింగ్ బ్రహ్మానందం ఇంటిని సందర్శించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడు డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ పుట్టడంతో ఆయన మరోసారి తాత అయ్యారు. ఈ శుభ సందర్భంలో ఆదివారం మధ్యాహ్నం చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, బ్రహ్మానందాన్ని గట్టిగా హత్తుకున్న చరణ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఫోటోలను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తెలుగు సినీ పరిశ్రమలో బ్రహ్మానందం అంటే ఓ చరిత్ర. కొన్ని కోట్ల మందిని నవ్వించడానికే పుట్టిన కారణజన్ముడాయన. మూడు దశాబ్దాలుగా వందల చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం అత్యధిక చిత్రాల్లో నటించిన యాక్టర్‌గా ఇప్పటికే గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కారు. కొందరు నటిస్తే నవ్వు పుడుతుంది. కానీ బ్రహ్మానందాన్ని చూస్తేనే ఎవరైనా నవ్వాల్సిందే. ఆయన మొహంలోనే అంతటి శక్తి పెట్టాడేమో దేవుడు అనిపించక మానదు. వయసు మీద పడటంతో ఇటీవల కాలంలో సినిమాలు తగ్గించినా అప్పుడప్పుడూ ప్రేక్షకుల్ని పలకరిస్తూనే ఉన్నారు. అంతేకాదు సినిమా ఈవెంట్లకు హాజరవుతూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తాజాగా బ్రహ్మానందం ఇంట్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సందడి చేశారు. భార్య ఉపాసన తో కలిసి ఆయన ఇంటికెళ్లిన చరణ్.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడైన డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ జన్మించడంతో బ్రహ్మానందం మరోసారి తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం రామ్‌చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో బ్రహ్మానందాన్ని చరణ్ గట్టిగా హత్తుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. సిద్ధార్థ్ వివాహం 2023, ఆగస్టులో హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ డాక్టర్ పద్మజ వినయ్‌ల కుమార్తె ఐశ్వర్యతో జరిగింది. ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఇక బ్రహ్మానందం సినీ కెరీర్ విషయానికొస్తే... జంధ్యాల డైరెక్షన్‌లో తెరకెక్కిన 'అహ నా పెళ్లంట' చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన వివిధ భాషల్లో 1200కి పైగా చిత్రాల్లో నటించినందుకు 2010లో ఆయన గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. కళా రంగానికి ఆయన చేసిన సేవలకు గాను 2009లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది. ఇక ఆయన వివిధ సంఘాల నుంచి అందుకున్న పురస్కారాలు, అవార్డులకు లెక్కేలేదు. వాటి కోసం బ్రహ్మానందం తన ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదినే కేటాయించారంటేనే అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్‌మీడియాలో బ్రహ్మానందం క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒకరకంగా చెప్పాలంటే మీమర్స్ అందరూ ఆయన్ని దేవుడిగా వర్ణిస్తుంటారు. బ్రహ్మానందం కూడా వారిపై అంతే ప్రేమని చూపిస్తుంటారు.




# తెలుగు వెర్షన్‌లో సీన్స్‌కి కత్తెర

యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'వార్ 2'. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన భారీ స్పై యాక్షన్ మూవీ ఇది. పేరుకి హిందీ సినిమా అయినప్పటికీ, తారక్ కారణంగా తెలుగులోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. మరో మూడు రోజుల్లో థియేటర్లలోకి వార్ సీక్వెల్ వస్తుందనగా.. ఇప్పుడు సినీ ప్రియులను నిరాశకు గురి చేసే ఓ బ్యాడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

'వార్ 2' సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఆమె హృతిక్ రోషన్ కు జోడీగా కనిపించనున్నారు. వీరిద్దరి మధ్య షూట్ చేసిన ఓ పాటను ఈ మధ్యనే మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో కియారా టూ పీస్ బికినీలో రచ్చ చేసింది. కొన్ని రోజుల పాటు ఆమె ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాని షేక్ చేశాయి. పెళ్లయినా ఏమాత్రం హద్దులు లేకుండా గ్లామర్ ట్రీట్ అందించడంపై నెటిజన్లు తెగ కామెంట్లు చేశాయి. కియారా బికినీ షాట్స్ బిగ్ స్క్రీన్ మీద దుమారం రేపుతాయని అందరూ భావించారు. అయితే ఆ సీన్స్ కి సెన్సార్ కత్తెర వేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

'వార్ 2' చిత్రానికి సెన్సార్ బోర్డ్ మూడు భాషల్లోనూ 'యూ/ఏ' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే 16 ఏళ్ల కంటే పైబడిన వారందరూ ఈ సినిమా చూడొచ్చు. అయితే 'యూ/ఏ' ఇవ్వడానికి సెన్సార్ సభ్యులు కియారా అద్వానీ నటించిన ఆ బికినీ సీన్స్‌ను తొలగించాలని సూచించారట. లేకపోతే పెద్దలకు మాత్రమే పరిమితం చేసే 'ఏ' సర్టిఫికేట్ జారీ చెయ్యాల్సి వస్తుందని చెప్పారట. దీంతో 9 సెకన్ల పాటు ఉన్న ఆ సన్నివేశాలను కట్ చేశారట. ఎలాగూ టీజర్, సాంగ్ కారణంగా ఆ సీన్స్ వైరల్ అయ్యాయి కాబట్టి.. డిలీట్చేసినా ఇబ్బందేమీ ఉండదని మేకర్స్ భావించారట. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. ఫ్యాన్స్ మాత్రం ఈ వార్త చదివి కాస్త నిరాశ చెందుతున్నారు.

ఇదిలా ఉంటే, 'వార్ 2' హిందీ వెర్షన్ నిడివి 2 గంటల 53 నిమిషాల 24 సెకన్లు వస్తే.. తెలుగు, తమిళ వెర్షన్స్ మాత్రం 2 గంటల 51 నిమిషాల 44 సెకన్ల రన్ టైమ్ వచ్చింది. అంటే హిందీలో కంటే 2 నిమిషాల తక్కువ లెన్త్ తో తెలుగులో విడుదల కాబోతుందన్నమాట. దీంతో సినిమాలో ఏ సన్నివేశాలను తొలగించారో అని అభిమానులు ఆలోచిస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలవడం ఖాయమని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశ్ మహా చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్‌బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని మంగళవారం విడుదల చేయనున్నారు. 'కేరాఫ్ కంచరపాలెం' 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు వెంకటేష్ మహా . ఇప్పుడు ఆయన టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్‌తో ఓ ప్రాజెక్టుని ప్రకటించారు.అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగ కథలు చెప్పడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్ మహా.. చాలాకాలంగా ఖాళీగా ఉన్నాడు. తాజాగా ఓ ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఎలాంటి సబ్జెక్ట్‌తో వస్తాడోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.


# 'కేరాఫ్ కంచరపాలెం' డైరెక్టర్ మూవీ...

వెంకటేష్ మహా.. తన సినిమాలతోనే కాదు కామెంట్స్‌తోనూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. రెండేళ్ల క్రితం 'కేజీఎఫ్' సినిమా గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన్ని టార్గెట్ చేస్తూ నెటిజన్లు రెచ్చిపోవడంతో చివరికి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'విలువలని పక్కనబెట్టి మేం కూడా గన్ను పట్టుకుంటే బాబులాంటి సినిమాలు తీస్తాం. కానీ అలా చేయలేకపోతున్నాం. ఒక తల్లి కొడుకుని బాగుపడమని చెబుతుంది కానీ.. నీచ్ కమీన్ అవ్వు, బంగారం దోచుకో అని చెప్పదు. కానీ అలాంటి కథలతో సినిమాలు చేస్తే జనాలు ఎగేసుకెళ్లి రూ.కోట్ల రూపాయలు కలెక్షన్లు ఇస్తున్నారు. అలాంటి చెత్త సినిమాలు ఓటీటీలో రావాలి.. మాలాంటివాళ్లు తీసే సాఫ్ట్ సినిమాలు థియేటర్లలో ఆడాలి' అన్నారు. దీంతో నెటిజన్లకు చిర్రెత్తుకొచ్చింది. మీరు మంచి సినిమాలు తీస్తే చూడటానికి ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. మీకు తీయడం చేతగాక.. తీసిన వాళ్ల మీద పడి ఎందుకు ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. నువ్వు తీసిందే రెండు సినిమాలు అందులో ఒకటి రీమేక్. నువ్వు కూడా సినిమాల గురించి మాట్లాడుతున్నావా? అని ఇచ్చిపడేశారు. దీంతో అప్పటినుంచి వెంకటేష్ మహా పెద్దగా కనిపించలేదు. తాజాగా సత్యదేవ్‌తో ఆయన ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఏ సబ్జెక్ట్‌తో వస్తున్నాడోనని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇక టాలెంటెడ్ యాక్టర్‌గా గుర్తింపు పొందిన సత్యదేవ్ ఇటీవలే 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండకి అన్నగా నటించి మెప్పించాడు. ఇటీవల హీరోగా ఆయన చేసిన సినిమాలు ఫ్లాప్ కావడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా నటించేందుకు సత్యదేవ్ రెడీగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే 'కింగ్‌డమ్'తో మంచి ఛాన్స్ అందుకున్నాడు.

# హిట్ కళ కనిపిస్తోంది!

మాస్ మహరాజ్ రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన 'మాస్ జాతర' చిత్రం వినాయక చవితి సందర్భంగా ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఆగస్టు 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. మాస్ మహరాజ్ రవితేజ , శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన 'మాస్ జాతర' మూవీ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ సోమవారం టీజర్‌ని వదిలారు. ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్‌గా కనిపించే రవితేజ నుంచి ఫ్యాన్స్ ఏం ఆశిస్తారో అంతకుమించిన అంశాలన్నీ టీజర్‌లో కనిపిస్తున్నాయి. యాక్షన్, లవ్, ఫ్యామిలీ సెంటిమెంట్ వంటి అంశాలతో రవితేజ వింటేజ్ ఎనర్జీతో ఆడియన్స్‌కి ఫుల్ మీల్స్ పెట్టేలా కనిపిస్తున్నాడు. శ్రీలీల మరీ అమాయకంగా కనిపిస్తోంది.

బొమ్మ పక్కా రొటిన్‌గా కనిపిస్తోన్న అన్ని కమర్షియల్ అంశాలు జోడించి మేకర్స్ సేఫ్ గేమ్ ఆడినట్లు తెలుస్తోంది. టీజర్ ఆఖర్లో రాజేంద్రప్రసాద్ 'అడ్రస్ పెట్టు' అనే డైలాగ్‌తో ఫ్యాన్ వార్ అంశాన్ని జోడించారు. 'ఆయన డిపార్ట్‌మెంట్ తప్ప అన్ని డిపార్ట్‌మెంట్లలోనూ వేలు పెడుతూ ఉంటాడు' అనే డైలాగ్‌తో రవితేజ క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చేశారు. రవితేజ, శ్రీలీల



కాంబినేషన్లో వస్తోన్న రెండో చిత్రమిది. గతంలో వీరిద్దరు కలిసిన నటించిన 'ధమాకా' మంచి విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఇందులో లక్ష్మణ్ భేరి అనే రైల్వే పోలీస్ పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఓ సీన్‌లో రవితేజ బిర్యానీ తింటోన్న విధానం 'ఖైదీ' మూవీలో కార్తిని గుర్తుకుతెస్తోంది. మొత్తానికి రవితేజ నుంచి ఆడియన్స్ ఏదైతే ఆశిస్తారో అన్ని హంగులు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు టీజర్ చూస్తుంటే తెలుస్తోంది.

# సీన్లు రీషూట్!

ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హారర్ ఫాంటసీ చిత్రం డిసెంబర్‌లో రిలీజ్ కానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ మొదలై చాలాకాలం అయినా ఇంకా పూర్తి కాలేదు. భారీ సెట్లు, వీఎఫ్‌ఎక్స్ ఉన్న ఈ చిత్రంలో వరుస రీషూట్లు జరుగుతున్నాయి. అవుట్‌పుట్ పట్ల అసంతృప్తి కారణంగా మళ్లీ మళ్లీ సన్నివేశాలు తీస్తున్నారని సమాచారం. ఇందులో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌తో పోరాట సన్నివేశంలో పిడికిలిలో పట్టుకునే సీన్‌పై మేకర్స్ డైలామాలో ఉన్నారట. ప్రభాస్ ఇమేజ్ దెబ్బతినకూడదని ఆ సీన్ ఉంచాలా వద్దా అనేది తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది.

'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలతో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు రెబల్ స్టార్ ప్రభాస్ . ఆయన సినిమా వస్తోందంటే తెలుగులోనే ఇండియా రేంజులో హైప్ క్రియేట్ అయిపోతుంది. ఎంతో మంది హీరోలు తన సినిమా మొత్తం కలెక్షన్లే రూ.100 కోట్లు దాటడానికి ఆపసోపాలు పడుతుంటే ప్రభాస్ తొలిరోజే రూ.200 కోట్లు ఈజీగా దాటేస్తుంటాడు. ప్రస్తుతం ప్రభాస్ నాలుగైదు సినిమాలతో బిజీగా ఉన్నాడు. మారుతి డైరెక్షన్లో ' ది రాజా సాబ్ ' చేస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'లో నటిస్తున్నాడు. వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' పట్టాలెక్కనుంది. ఇంకా ఆయన చేతిలో సలార్ 2, కల్కి 2.. చిత్రాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ కళ్లన్నీ 'ది రాజా సాబ్' మీదే ఉన్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే తొలిసారి రొమాంటిక్ హారర్ జోనర్లో నటిస్తుండటంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న రిలీజ్ కానుంది.

అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ చిత్రం ఇప్పటికే విడుదలయ్యేది. కానీ షూటింగ్ ఆలస్యం కావడం, ఇతర కారణాలతో వాయిదా పడుతూ డార్లింగ్ ఫ్యాన్స్ సహనాన్ని పరీక్షిస్తోంది. ఇటీవల మారుతి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకు ఇండియాలో రాలేదని తెలిపాడు. అయితే స్టోరీ నెరేషన్లో మారుతి కన్ఫ్యూజ్ అవుతుండటం వల్ల షూటింగ్ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. హారర్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్‌ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. అయితే ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌కి సంబంధించి చాలా సీన్లపై మారుతి కన్ఫ్యూజన్‌లో ఉన్నాడట. అవి ప్రేక్షకుల్ని మెప్పించడం కష్టమేనన్న ఆందోళనలో చాలావాటిని రీషూట్ చేస్తున్నాడట. దీంతో ఈ సినిమా ఇంకా ఓ కొలిక్కి రాలేనట్లుగా తెలుస్తోంది.



ముఖ్యంగా ఈ సినిమాలో ఓ సీన్‌పై డైరెక్టర్‌తో పాటు యూనిట్ మొత్తం డైలమాలో ఉందట. ఓ సీన్‌లో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌ని మామూలు మనిషిగా చూపించారట. ఇద్దరి మధ్య వచ్చే పోరాట సన్నివేశంలో సంజయ్ కంటే ప్రభాస్ ఆకారంలో చాలా చిన్నగా కనిపిస్తారట. అయితే భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్‌ని అలా చూపిస్తే ఫ్యాన్స్ హర్ట్ అవుతారేమోనన్న అనుమానం మేకర్స్‌లో కలిగిందట. దీంతో ఆ సీన్ ఉంచాలా.. లేక వేరేలా షూట్ చేయాలా అన్న సందిగ్ధంలో పడ్డారట. అసలే ఫ్లాపుల్లో ఉన్న మారుతి.. ప్రభాస్ లాంటి పెద్ద హీరోతో వచ్చిన మంచి అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతున్నాడన్న విమర్శలు వస్తున్నాయి. మరి ఈ విమర్శలకి 'ది రాజా సాబ్'తో సమాధానం చెబుతాడో లేదో తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,